## క్లుప్తంగా

### మసీదుల అభివృద్ధికి పాటుపడాలి



మాట్లాడుతున్న ముస్లిం మతపెద్దలు

**భానుపురి :** మసీదుల అభివృద్ధికి ప్రతి ముస్లిం పాటుపడాలని నల్లగొండ ముఫ్తి సిద్దిక్, వరంగల్ ముఫ్తి అజహార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రెండవ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మస్జిద్ ఏ ఉమర్ మసీదును ప్రారంభించి మాట్లాడారు. మౌలానా అత్తర్ సాహెబ్ అధ్యక్షతన ముఫ్తి హస్సాన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో హఫీజ్ ఖలీల్ సాబ్, తౌఫిక్, ఉస్మాన్, దస్తగిరి, మౌలానా అబిద్, మౌలానా అస్రార్, రఫీ యుద్దీన్, మసీదు నిర్మాణ దాత సయ్యద్ సర్దార్, బకర్ సాబ్, పట్టణ ఉలామాలు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

**నూతనకల్ :** మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన జటంగి సోమయ్య అనారోగ్యంతో మృతి చెందగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. గ్రామ సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం, బీఆర్ఎస్ రైతు విభాగం మండల శాఖ అధ్యక్షుడు పన్నాల సైదిరెడ్డి రూ. 5వేల నగదును, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాడూరి సైదులు 25కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు చవగాని యాదగిరి, రైతు కోఆర్డినేటర్ జటంగి వెంకన్న, రంగారెడ్డి, శ్రీనివాస్, సైదులు, లింగారెడ్డి, సింహాద్రి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

### వసతి గృహ సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయాలి



వసతి గృహం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**నూతనకల్ :** మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి భుజంగంను వెంటనే విధుల నుంచి తొలగించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడారు. వసతి గృహానికి అధికారి ఒక్క రోజు కూడా రావడం లేదని అన్నారు. అధికారి ఎప్పుడు వస్తుండో విద్యార్థులకు కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రాత్రి సమయాల్లో విద్యార్థులకు అనారోగ్య సమస్యలు ఏర్పడితే చూసుకునే నాథుడే కరువయ్యాడన్నారు. అధికారి తనకు నచ్చిన రోజు వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేసుకొని వెళ్లిపోతున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాణోతు విజయ్‌కుమార్, చింటు అజయ్, సూర్య, రాము, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**సూర్యాపేటటౌన్ :** భారతీయ సమతా హిందీ ప్రచార్ పరిషత్ వారు నిర్వహించిన జాతీయ హిందీ ప్రతిభ పరీక్షలో జిల్లా కేంద్రంలోని జయ ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థులు 12 మంది బంగారు పతకాలు, 14 మంది వెండి పతకాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి అభినందించారు.

### పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో పరీక్షప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న జ్ఞానసుందర్

**అర్వపల్లి :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీపీసీసీ సీనియర్ నాయకుడు, తుంగతుర్తి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ కోరారు. జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం. కె. తబిత, నిర్వాహకులు చెరుకు విజయ్‌కుమార్, గైగుళ్ల సతీష్, శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 19న మల్లు స్వరాజ్యం వర్ధంతి

**అర్వపల్లి :** సూర్యాపేట మండలం రాయినిగూడెంలో ఈ నెల 19న జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో కోరారు. సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పేర్కొన్నారు.

# సర్కారు బడులకు సౌకర్యాలు

- ముమ్మరంగా కొనసాగుతున్న మనఊరు–మనబడి పనులు
- జాజిరెడ్డిగూడెం మండలంలో రూ.3.98కోట్లతో స్కూళ్ల అభివృద్ధి



అర్వపల్లి పీఎస్‌లో నిర్మాణంలో ఉన్న అదనపు గది



రామన్నగూడెంలోని పాఠశాలలో కొత్తగా నిర్మించిన వంటగది, మరుగుదొడ్లు

**అర్వపల్లి :** మనఊరు–మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ లక్ష్యానికి అనుగుణంగానే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కలుగుతున్నాయి. జాజిరెడ్డిగూడెం మండలానికి మనఊరు–మనబడి కార్యక్రమం కింద మొదటి విడతగా రూ.3.98కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో పనులను ముమ్మరంగా చేపడుతున్నారు.

**అదనపు గదుల నిర్మాణం, మరమ్మతులు..**

మండలంలోని అర్వపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, రామన్నగూడెం ప్రాథమిక పాఠశాల, జాజిరెడ్డిగూడెం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, తిమ్మాపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, అడివెంల ప్రాథమిక, కాసర్లపహాడ్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, పర్సాయపల్లి ప్రాథమిక పాఠశాల మొత్తం 11పాఠశాలలకు నిధులు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రామన్నగూడెం పాఠశాలలో నీటి సంపు, మరుగుదొడ్లు, వంటగది నిర్మాణాలు పూర్తయ్యాయి. అలాగే పాత గదులకు మరమ్మతు చేసి రంగులు వేస్తున్నారు. అర్వపల్లి, తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లలో డైనింగ్ హాల్స్, అర్వపల్లి, కాసర్లపహాడ్ పీఎస్‌లలో అదనపు గదుల నిర్మాణం పనులు జరుగుతున్నాయి. మిగిలిన పాఠశాలల్లో నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, మరమ్మతులు, రంగులు వేసే పనులు చేపడుతున్నారు. నూతన ఫర్నిచర్ మాత్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ పనులతో ఆయా పాఠశాలలు కొత్త రూపు సంతరించుకుంటున్నాయి.

**కార్పొరేట్‌కు దీటుగా..**



మనఊరు–మనబడిలో మా పాఠశాల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మారుతోంది. కొత్తగా మరుగుదొడ్లు, వంటగది, నీటిసంపు నిర్మాణం జరిగాయి. ఉన్న గదులకు మరమ్మతులు చేసి రంగులు వేస్తున్నారు. దీంతో అన్ని వసతులు సమకూరుతున్నాయి.

– చిప్పలపల్లి ధర్మయ్య, హెచ్ఎం, పీఎస్, రామన్నగూడెం

**ముమ్మరంగా పనులు జరిపిస్తున్నాం**



మన ఊరు–మన బడిలో భాగంగా 11పాఠశాలలకు రూ.3.98కోట్లు మంజూరు కాగా పనులు ముమ్మరంగా జరిపిస్తున్నాం. అదనపు గదుల నిర్మాణం, నీటివసతి, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, సంపులు, డైనింగ్ హాల్స్ నిర్మాణం జరుగుతోంది. వచ్చే విద్యాసంవత్సరానికి ఈ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మారనున్నాయి.

– ఎస్.అశోక్, పీఆర్, మండల ఏఈఈ

## కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి



ఉండ్రుగొండలో పాదయాత్ర చేస్తున్న రమేష్ రెడ్డి

**చివ్వెంల :** కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉండ్రుగొండ, వల్లభాపురం, తుల్జారావు పేట గ్రామాల్లో జరిగిన పాదయాత్రలో మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి అంతంత మాత్రమే అన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాసు ధరల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ మాట విస్మరించిందన్నారు. రాష్ట్రంలో ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తామని బీఆర్ఎస్ ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. కార్యక్రమంలో నామా ప్రవీణ్, గోదాల రంగారెడ్డి, వెలుగు వెంకన్న, షఫి ఉల్లా, గండికోట లక్ష్మయ్య, కొండ వెంకన్న, ఫరూఖ్ పాల్గొన్నారు.

## భీంరెడ్డి నర్సింహారెడ్డికి నివాళి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**తిరుమలగిరి :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి పేదల కోసం, ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం పోరాడారని సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య అన్నారు. బుధవారం తిరుమలగిరిలో మాజీ ఎంపీ బీఎన్ రెడ్డి శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు, కందుకూరి సోమయ్య, పత్తెపురం యాదగిరి, కడెం మల్లయ్య, లింగయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు



దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

**నాగారం :** మండల పరిధిలోని ఫణిగిరిలో జరుగుతున్న సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిసాయి. ఈ సందర్భంగా గ్రామ శివారులో ఉన్న కోవెల నుంచి రామాలయం వరకు దేవతామూర్తుల విగ్రహాలను అంగరంగ వైభవంగా ఊరేగించారు. అనంతరం స్వామివారికి దూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆవులసతీష్, వైస్‌చైర్మన్ మామిడి మల్లయ్య, మంచినీళ్ల మహేందర్, చిరంజీవి, అనిల్, ఆలయ కమిటీ డైరెక్టర్లు మిరప అంజయ్య, గడ్డల ఉపేందర్, బెల్లంకొండ ఉప్పలయ్య, సల్ల రమేష్, సంపతి శంకరమ్మ, ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్‌శర్మ, మాధవాచార్యులు, సాయి, దత్తు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు



మేరీమదర్ పాఠశాలలో విచారణ చేస్తున్న ఎంఈఓ బాలునాయక్

**నాగారం :** ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవని ఎంఈఓ బి.బాలునాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఫణిగిరి మేరీమదర్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. మేరీమదర్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఐఐటీ ఫీజు, కంప్యూటర్, అడ్మిషన్ల ఫీజు, ఎగ్జామ్స్ ఫీజు అని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణకు వచ్చినట్లు తెలిపారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. విచారణలో తేలిన అంశాల నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం



అనంతారం మోడల్ స్కూల్‌లో పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులను తనిఖీ చేస్తున్న అధికారులు



తుంగతుర్తిలో పరీక్షకు హాజరైన విద్యార్థులు


**తిరుమలగిరి :** ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. తిరుమల జూనియర్ కళాశాలలో 139 మంది విద్యార్థులకు గాను 135 మంది పరీక్షలకు హాజరయ్యారు. మండల పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌లో 127 మంది విద్యార్థులకు గాను 82 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 198 మంది విద్యార్థులకు గాను 127 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ బాలరాజు తెలిపారు.

**తుంగతుర్తి :** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం పారంభమయ్యాయి. తుంగతుర్తిలోని మూడు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 496 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 465 మంది పరీక్షకు హాజరైనట్లు పరీక్ష నిర్వాహణ అధికారులు తెలిపారు.

**ప్రశాంతంగా పరీక్షలు**

**ఆత్మకూర్ (ఎస్) :** ఆత్మకూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, నెమ్మికలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి. మోడల్ స్కూల్లో 151 మంది విద్యార్థులకు 40 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 136 మంది విద్యార్థులకు 17 మంది గైర్హాజరు అయ్యారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ యాదవేందర్ రెడ్డి పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు.

## కంటి పరీక్షలు చేయించుకోవాలి



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

**కోదాడ :** కంటి చూపు సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్న వారు ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న కంటి వెలుగులో పరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి కోరారు. బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని 25వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు, మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యుడు బంకా వీరేంద్రనాథ్, నాయకులు చింతల నాగేశ్వరరావు, లింగయ్య, ఏఎన్ఎం కల్పన, సాయిబిందు, కె.రాధ, వరమ్మ, భవాని ఆర్పీ సునీత తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్ పామ్ తోట పరిశీలన

**చిలుకూరు :** నారాయణపురం గ్రామానికి చెందిన రైతు రామకృష్ణారెడ్డి సాగు చేసిన ఆయిల్ పామ్ తోటను బుధవారం మండల వ్యవసాయాధికారి శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నూతన సాగు పద్ధతులను పాటించాలని సూచించారు. రైతులు వార్షిక, దీర్ఘకాలిక పంటలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## కాన్షీరాం జయంతి వేడుకలు



నాగారం : కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు



నూతనకల్ : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బహుజన సమాజ్ పార్టీ నాయకులు

**నాగారం :** బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరాం జయంతి వేడుకలను బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నాగారం ఎక్స్‌రోడ్డులో కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీను మాట్లాడారు. బహుజనులను సంఘటితం చేసి రాజ్యాధికారం వైపు నడిపించిన మహనీయుడు కాన్షీరాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు చింతకుంట్ల చింతయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు, ఉపాధ్యక్షురాలు కమటం శోభబాయ్, మండల అధ్యక్షుడు ఈదుల యాదగిరి, మల్లేపాక వెంకటేష్, చెరుకుపల్లి లక్ష్మణ్, చుక్క సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** కాన్షీరాం జయంతి వేడుకలను బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనకల్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు పాల్వాయి జగదీష్, పల్లెపాక వెంకటేష్, చిప్పలపెల్లి మహేష్, కందుకూరి నరేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**చిలుకూరు :** బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని నారాయణపురంలో ఎమ్మెల్యే నిధులు రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తమ్మన బోయిన శంకర్, ఉప సర్పంచ్ నర్సిరెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ కార్యాలయం పరిశీలన..**

చిలుకూరులో గురువారం ప్రారంభించనున్న బీఆర్ఎస్ నూతన కార్యాలయాలన్ని బుధవారం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండా సైదయ్య, నలబోలు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, చైర్మన్లు జనార్దన్, వెంకటి, మాజీ జెడ్పీటీసీ శివాజీనాయక్, డీఎల్‌డీఏ డైరెక్టర్ నర్సయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, రాంబాబు, పాషా, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

**సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు..**

**కోదాడరూరల్ :** సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ పుట్టినిల్లు అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యాదవ్ అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని బీక్యాతండాలో జరిగిన పెద్దమ్మతల్లి జాతరలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్ బాణోతు అంబేద్కర్, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, అన్నెం పెద్ద అంజిరెడ్డి, భాస్కర్, రవి పాల్గొన్నారు.



చిలుకూరు : సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడరూరల్ : సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

## కాంగ్రెస్ హయాంలోనే గిరిజనులకు మేలు



మాట్లాడుతున్న వరప్రసాద్‌రెడ్డి

**కోదాడరూరల్ :** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గిరిజనులకు మేలు జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి కోదాడ మండలంలోని బీక్యాతండాలో పెద్దమ్మతల్లి జాతర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్యాన్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రేబల్లె సర్పంచ్ లక్ష్మీనరసింహమూర్తి, నాన్‌రాజ్, భాషా, నాగరాజు, సుభాష్‌రెడ్డి, నాయకులు, గిరిజనులు, తదితరులు ఉన్నారు.

## ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం



కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

**సూర్యాపేట :** ప్రజారోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ అన్నారు. బుధవారం విద్యానగర్ 45వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, జిల్లా నాయకులు గండూరి కృపాకర్, నూకల వెంకటరెడ్డి, బండారు రాజా, గోపగాని గిరి, మిట్టపల్లి రమేష్, శ్రీనివాస్, నాగరాజు, సతీష్, బిజగం ఫణి, పిశిక సువర్ణ, జోగయ్య, రమేష్, ఎస్ఐ జనార్దన్ రెడ్డి, మెప్మా పీడీ రమేష్ నాయక్, వార్డు ఆఫీసర్ ఉపేంద్రచారి, జవాను కొండేటి వెంకన్న, వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ అఫ్రిన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



రామన్నగూడెం పాఠశాలలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

**అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డీఈఓగా నీలం అక్షర, ఎంపీపీగా మాగి తనూశ్రీ, జెడ్పీటీసీగా పుల్కరం శివరామ్, ఎంపీడీఓగా సిరివెన్నెల, ఎంఈఓగా సాయిచరణ్, హెచ్ఎంగా ఆలకుంట్ల అనూష, పీఈటీగా శ్రీహర్ష, ఉపాధ్యాయులుగా ఓంనాథ్, ధనూష్, నరహరి, హనుమా నాయక్, మిథున్, మణిదీప్, సింధు, హేమంత్, నరహరి, దీప్తి, చందన వేషధారణల్లో అలరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీరమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ తవిటి సైదులు, హెచ్ఎం చిప్పలపల్లి ధర్మయ్య, ఉపాధ్యాయినులు బి.నీరజ, ఇ.విజయలక్ష్మి, ఎస్.శైలజ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై కళాజాతా



అడివెంలలో కళాకారుల ప్రదర్శన

**అర్వపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని కోరుతూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బుధవారం అడివెంలలో ప్రచారం నిర్వహించారు. కంటి వెలుగు, ఇతర సంక్షేమ పథకాలపై ఆట–పాట, మాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ల పద్మవెంకటయ్య, సారథి జిల్లా టీంలీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, పాక ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన



మాట్లాడుతున్న ఏఓ శశిధర్‌రెడ్డి

**అర్వపల్లి :** ఆయిల్‌పామ్ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి ఆర్.శశిధర్‌రెడ్డి కోరారు. ఆయిల్‌పామ్ సాగుపై రామన్నగూడెంలోని రైతువేదికలో బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. నీటి వసతి ఉన్న రైతులు ఒక ఎకరం వరిసాగు చేసుకునే నీటితో రెండున్నర ఎకరాల వరకు బిందు సేద్యంతో ఆయిల్‌పామ్ సాగు చేసుకోవచ్చన్నారు. ఆయిల్‌పామ్‌ను ఒకసారి నాటితే 30ఏళ్ల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. ఆసక్తిగల రైతులు ఉద్యాన అధికారులు, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ పామ్ కంపెనీ వారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో ఏఈఓలు శోభారాణి, నేరెళ్ల సత్యం, క్షేత్ర సహాయకుడు రంగు ముత్యంరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను పూర్తిచేయాలి

**సూర్యాపేట రూరల్ :** గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీష అన్నారు. ఉపాధి హామీ పనులపై స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు బుధవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 150మంది ఉపాధి కూలీలు పని చేయాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు పని చేయాలన్నారు. గ్రామాల్లో వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మన ఊరు–మనబడి పనులు, మిషన్ భగీరథ పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకన్న, ఎంపీఓ పరాంకుశ రావు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

### తలనీలాల సేకరణకు వేలం



వేలంపాటలో పాల్గొన్న అధికారులు

**చివ్వెంల :** ఏప్రిల్ 6, 7తేదీల్లో పులితండా గ్రామంలో జరిగే చంపూలాల్ స్వామి జాతరకు సంబంధించి తలనీలాల సేకరణకు బుధవారం వేలం పాట నిర్వహించారు. వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన జంపాల మల్లయ్య రూ.40 వేలకు కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావతు వీరన్న, పంచాయతీ కార్యదర్శులు అశోక్ కుమార్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### బీఎస్పీ నడిగూడెం మండల అధ్యక్షుడిగా శ్యామ్

**నడిగూడెం :** మండల కేంద్రంలో బుధవారం బహుజన సమాజ్ పార్టీ మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా రామాపురం గ్రామానికి చెందిన నేలమర్రి శ్యామ్‌ను ఎన్నుకున్నారు. శ్యామ్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు.

### రిటైర్డ్ బీపీఎమ్‌కు సన్మానం

**తిరుమలగిరి :** జలాల్‌పురం గ్రామం బ్రాంచి పోస్టు మాస్టర్ గుమ్మడపల్లి యాదగిరి బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా తిరుమలగిరి పోస్టాఫీస్‌లో సన్మానం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు సురేష్, ఉప్పలయ్య, గ్రామ పెద్దలు దాచేపల్లి వెంకన్న, బాలరాజు, బిచ్చునాయక్, సురేష్, శ్రీను పాల్గొన్నారు.



యాదగిరిని సన్మానిస్తున్న పోస్టాఫీస్ సిబ్బంది